# ఆశ్రయం

**-ఉషాబాల**

'జగన్ ఇంకా రాలేదేమిటి?' ఇరవయ్యోసారి వాచీ చూసుకున్నాను విసుగ్గా. ఆకాశంలో భానుడు డ్యూటీ దిగి కొండల్లోకి ఒదిగిపోతున్నాడు. చిరుచీకట్లు ముసురుకుంటున్నాయి. ఇంటికెళ్లే టైం అవుతోంది. వీడికోసం ఎంతసేపు వెయిట్ చెయ్యాలి? పార్కు గేటు వైపే చూస్తూ కూర్చున్నాను.

నేను జగన్ పియుసి వరకూ కోనసీమలో ఓ పల్లెలో కలిసే చదువుకున్నాం. తర్వాత నేను హైద్రాబాద్ వచ్చెయ్యడంతో నాకూ, వాడికీ మధ్య రాకపోకలు లేవు. అనుకోకుండా నాలుగేళ్లక్రితం నేనుండే కాలనీలోనే వాడూ ఇల్లు కట్టుకుని రావడంతో మళ్లీ మా స్నేహం చిగురించింది. అప్పటి నుంచీ రోజూ ఎన్ని పనులున్నా సరే సాయంత్రం ఐదయ్యేసరికి ఇద్దరం కబుర్లు చెప్పుకుంటూ నడుస్తూ ఉండడం అలవాటయ్యింది.

అలా రోజూ వాణ్ని కలిస్తే గానీ నాకు అన్నం సహించేది కాదు. ఈ రిటైర్మెంట్ లైఫ్‌లో వాడే నాకు చెలికాడు, సన్నిహితుడూనూ.

మా కబుర్లలో ఎన్నో విషయాలు అలవోకగా దొర్లేవి. మిగతా విషయాలలో ఎలా ఉన్నా ఆర్థికంగా మాత్రం వాడు చాలా ఉన్నతుడు. కానీ మనిషి చాలా సింపుల్‌గా ఉండేవాడు.

దూరం నుంచి జగన్ రావడం కనిపించింది. ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ నావైపే గబగబ వస్తున్నాడు.

"అయ్యో సారీరా! నాకోసం చాలాసేపట్నుంచీ ఎదురుచూస్తున్నట్టున్నావు. చిన్న పనుండి బయటికి వెళ్లాను. బయటపడేసరికి ఈ టైం అయ్యింది"

నాకు ఒళ్ళుమండింది.

"ఓ ఫోనయినా చెయ్యొచ్చుగా లేటవుతుందని. అంత కొంపలు మునిగే పనులేమున్నాయి ఈ టైంలో నీకు?" నా అసహనాన్ని అణచుకోలేకపోయాను.

"మొన్న మధురానగర్‌లో చూశాం చూడు బిల్డింగ్. దాని రిజిస్ట్రేషన్ కోసం వెళ్లాను. మళ్ళీ ఈనెల 30 తర్వాత రిజిస్ట్రేషన్ ఛార్జీలు భారీగా పెరుగుతాయట పెద్ద క్యూ ఉంది. ఫార్మాలిటీస్ పూర్తిచేసుకుని వచ్చేసరికి ఈ టైం అయింది"

గతుక్కుమన్నాను. నిన్నకాక మొన్ననే కదా ఏదో బిల్డింగ్ అమ్మకానికి ఉందంటే వెళ్లాం. 53లక్షలు చెప్పారు. అంత చెయ్యదేమో. అయినా ఇక్కడ స్థలం విలువ బాగానే ఉందనుకో అంటూ నసిగాడు. అప్పుడే రిజిస్ట్రేషన్ కూడా చేయించాడా? కోటీశ్వరుడే అని తెలుసు కానీ ఇలా రెండు రోజుల వ్యవధిలో అంత డబ్బు పెట్టి ఇల్లు కొంటాడని అనుకోలేదు. అయినా నేనెప్పుడూ వాడి ఆర్థిక లావాదేవీల గురించి ఆరా తియ్యలేదు. నా విషయంలో వాడూ అంతే. నా ముఖంలో ఫీలింగ్స్ కనబడకుండా జాగర్తపడుతూ అలాగా అన్నాను.

ఇంటికొస్తూనే మా ఆవిడకి విషయం చెప్పాను. ఆశ్చర్యపోయింది.

"పోయిన నెల్లోనే కదండీ విశాఖలో ఇల్లు కొన్నాడు. క్రిందటేడాది ఎవరో బంధువుల ఇల్లని భువనేశ్వర్‌లో ఇల్లు కొన్నాడన్నారు. ఇప్పటికీ ఈ ఊళ్ళో రెండిళ్లు ఉన్నాయి. ఊరవతల మహేశ్వరంలో పదెకరాల తోట కొన్నాడన్నారు. ఎంత వ్యాపారమైనా ఇంత డబ్బు ఎక్కడిదండి? లింగులింగుమంటూ ఇక్కడ ఉండేది మొగుడూ, పెళ్లాం ఇద్దరేనాయె. ఉన్న ఒక్కకొడుకూ అమెరికాలో ఉన్నాడు. అతనికేమీ ఇతను సంపాదించే ఆస్తులు అవసరం లేదన్నాడన్నారు కదా! ఏం చేస్తాడి వన్నీ?" ఆవిడ ధోరణిలో ఆవిడ అంది.

"ఏమో నాకేం తెలుసు అతని ఆస్తి వివరాలన్నీ, చెప్పినవి వినడం తప్ప" అంటూ లోపలికి నడిచాను.

* * *

ఆరాత్రి భోజనం చేసి నిద్రపోదామని ఎంత ప్రయత్నించినా ఆ దేవత కరుణించలేదు. నా ఆలోచనల్నీ జగన్ చుట్టూనే. రోజూ పేపర్‌లో చూస్తున్న దౌర్జన్యంగా ఇళ్లని, భూములని కబ్జా చేసుకుంటున్న కబ్జాదారులు, రాజకీయఅండతో సామాన్యుల భూముల్ని సొంతం చేసుకుంటున్నా భూబకాసురులు. రోజుకో రకం కథనాలతో వస్తున్న భూవివాదాలు, భూభాగోతాలు నా కళ్ల ముందు దృశ్యాలై కూర్చున్నాయి.

ఎప్పుడో ఓ సందర్భంలో 'మనుషులకీమధ్య మరీ ఆశ ఎక్కువైపోతోంది. కూడు, గుడ్డ తర్వాత గూడు అన్నారు. మనిషో మేడ కట్టేసి దేశాన్ని కాంక్రీట్ జంగిల్‌గా మార్చేస్తున్నాడు" అన్నాడు నాతో. మరి ఇప్పుడు తను చేస్తున్నదేమిటో. సంపాదించిన బ్లాక్‌మనీ అంతా తెలుపు చేసుకోడానికే బినామీ పేర్లతో ఆస్తులు కొంటున్నాడా? మెల్లగా నాకు జగన్‌లో మరో మనిషి కనబడ్డం మొదలుపెట్టాడు.

యథాప్రకారం మర్నాడు పార్కులో కలిశాడు. నేనెందుకో మునుపటిలా తనతో మాట్లాడలేకపోయాను. అతను సంపాదిస్తున్న ఆస్తులు చూసి అసూయపడి మాత్రంకాదు. ఏదో తెలీనిబాధ నా హృదయాంతారాళాల్లో మెలి తిరుగుతోంది. గూడులేక చలిలో మునగదీసుకుని రోడ్ల మీద పడుకునే ఎందరో అభాగ్యులు నా కళ్లముందు మెదులుతున్నారు.

తను మాత్రం తన ధోరణిలో తను మాట్లాడుతూనే ఉన్నాడు. నేనే అన్యమనస్కంగా ఆలోచిస్తూ నడుస్తున్నాను.

నడుస్తున్న వాడు ఆగి నా చెయ్యి పట్టుకుని "అలా ఉన్నావేం. వంట్లో బాగాలేదా? ఇంటికి వెళ్లిపోదామా?" అన్నాడు.


"ఫర్వాలేదు నడుద్దాం" అన్నాను.

అయినా వాడు వదల్లేదు. "ఏమైంది నీకివాళ. ముభావంగా ఉన్నావు? ఏమైనా ఇబ్బందా?" అన్నాడు.

నేను సూటిగా వాడి కళ్లల్లోకి చూస్తూ "నీకు

అంత డబ్బు ఎక్కడిది? కుటుంబానికి ఓ గూడు చాలన్నావుగా! ఎన్ని మేడలూ, మిద్దెలూ కొంటావు? దేశాన్ని కాంక్రీట్ జంగిల్‌లా పోల్చావు అది నీకు వర్తించదా?'' ఆవేశాన్ని అణచుకోలేక అడిగాను.

నా గురించి నువ్వేం అనుకున్నావో నేను ఊహించానులే. నా గురించి పూర్తిగా తెలీని ఎవ్వరైనా అలాగే అనుకుంటారు. నాచిన్నతనం నీకు అంతగా తెలీదు మూర్తీ. నేనెప్పుడూ ఎవరికీ నా గురించి చెప్పలేదు కూడా. నేను



ఆ ప్రశ్న హఠాత్తుగా వచ్చేసరికి తత్తరపడ్డాడు. లేకపోతే నేనెలా అనుకున్నానో?!

వెంటనే నా చెయ్యి పట్టుకుని బరబరలా క్కుంటూ వెళ్లి అక్కడే ఉన్న ఖాళీ ఆటోలో కూలేసి తానూ కూర్చుంటూ మధురానగర్ పోనివ్వమన్నాడు. దారిలో అంతా ఎర్రబడ్డ ముఖంతో గంభీరంగా కూర్చున్నాడు. పలకరించే సాహసం నేనూ చెయ్యలేకపోయాను.

తిన్నగా తను కొన్న ఇంటిముందు ఆటో ఆపించి నన్ను లోపలికి రమ్మన్నాడు. ఆవరణ అంతా చిందరవందర సామాన్లతో, చిన్నపిల్లలతో గందరగోళంగా ఉంది.

ఒక వ్యక్తి జగన్‌ని చూసి నమస్కరించి మమ్మల్ని సాదరంగా లోపలికి ఆహ్వానించాడు. జగన్ నన్ను తన స్నేహితుడిగా అతనికి పరిచయం చేశాడు. ముందుగది ఏదో ఆఫీసులా ఉంది. గదిలో ఓ మూల 'బాపూ బాలసదనం' అన్న బోర్డు కనిపించింది.

ఈలోగా ఓ నలభై ఏళ్ళ ఆవిడ తనవెంట ఇరవైమంది పిల్లలతో మా దగ్గరికి వచ్చింది. అందరిచేతా జగన్‌కి దండాలు పెట్టించింది. వాళ్లందరూ దాదాపు చెవిటి మూగ మరియు మానసిక స్థిమితం లేనివారని అర్థమయింది. ఆవిడ జగన్‌ని పక్కకి తీసుకుని వెళ్లి ఏదో మాట్లాడింది. తను జేబులోంచి డబ్బు తీసి ఆవిడకిచ్చాడు. ఆవిడ నమస్కరించి వెళ్లిపోయింది. నాకంతా అయోమయంగా ఉంది.

నావైపు వచ్చిన జగన్‌తో "ఈ శరణాలయానికి అద్దెకిచ్చావా?" అని అడిగాను.

"రాసిచ్చాను'' అన్నాడు.

అదిరిపడ్డాను.

"ఏం నేనంత ధర్మధాతలా కనబడ్డం లేదు కదా. ఊళ్లకి ఊళ్లు చుట్టలా చుట్టేసే భూ బకాసురుడిలా కనబడుతున్నాను కదా!''

గతుక్కుమన్నాను అతని ప్రశ్నకి.

"పద పార్కుకి వెళ్లి మాట్లాడుకుందాం'' అంటూ వెనక్కి వచ్చి ఓ మూల కూలబడ్డాం.

"ఇప్పుడు చెప్పు. నిజంగా వాళ్లకి అంత పెద్ద ఇల్లు ఇచ్చేశావా?'' అడిగాను.

"అవును నిజంగానే. వాళ్లు ఇదివరకు ఉండే ఇల్లు యజమానులు ఖాళీ చేయమన్నారట. సదనం నడిపే సుశీలమ్మ గారు నన్ను కలిసి విషయం చెప్పి సాయం చెయ్యమని అడిగితే ఈ ఇల్లు కొనిచ్చాను. వాళ్ల వైకల్యానికి సాయం గూడూకూడా కొరవడకూడదని.

పుట్టినప్పటినుంచీ ఇలా సిరిసంపదలతో లేను మూర్తీ. ఏ పూట కోసం ఆ పూట సంపాదిస్తేనే గానీ పొయ్యిలో పిల్లి లేవని కుటుంబంలో పుట్టాను.

అలాంటి మాకు ఉండడానికి స్వంతగూడు ఓ అద్భుతమైన రంగులకల. మా నాన్న ఓ కొట్లో గుమస్తాగా చేసేవాడు. గంపెడు సంసారం. అద్దెలిచ్చి ఉండలేని పరిస్థితి. అలా అని ఏ మురికివాడలోనో గుడిసె వేసుకుని ఉండడానికి అడ్డొచ్చే కులపు అహం.

మా ఊళ్ళో రామాలయ దేవస్థానం అధికారి మామీద కనికరం చూపించి చిన్న పాక వేసుకోడానికి అనుమతిచ్చారు. వాళ్లని వీళ్లని అడిగి తాటాకులు, దూలాలు తెచ్చుకుని స్వయంగా మేమందరం కలిసి ఓ పాక వేసుకున్నాం. ఎల్లాగైతేనేం ఓ స్వంతగూడు అమరిందని ఆనందించేలోపే మా కష్టాలు ప్రారంభమయ్యాయి.

వర్షాకాలం వచ్చింది. కుండపోతగా వర్షాలు. ఓ కాళరాత్రిలో వర్షానికి, ఈదురుగాలికి మా ఇల్లు కుప్పకూలిపోయింది.

## కార్ ప్లేన్

మసాచ్యూసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీర్లు 100 హార్స్ పవర్ ఇంజన్‌తో నడిచే కార్‌ప్లేన్‌ని తయారుచేశారు. ఆకాశంలో 3500 అడుగుల నుంచి 12వేల అడుగుల ఎత్తున ప్రయాణించే ఈ విమానం ఇష్టమయిన ఎయిర్‌పోర్టులో దిగి రెక్కల్ని ముడుచేసుకుని దాన్ని కారుగా మార్చుకుని రోడ్డు మీద 120 మైళ్ల స్పీడుతో వెళ్లిపోవచ్చునట. ఇద్దరు తమ సామనుతో ప్రయాణించగల ఈ కార్‌ప్లేన్ ఆకాశంలో ఉన్నప్పుడు రెక్కలు విచ్చుకుంటే 27 అడుగుల వెడల్పు ఉంటుందిట. దీని ఖరీదు 75,600పౌండ్లు. మామూలు అన్‌లెడెడ్ పెట్రోలుతో నడిచే ఈ ప్లేన్స్ కొనడానికి 30 మంది ఆర్డర్స్ ఇచ్చారుట. రెండేళ్లల్లో అవి తయారుచేయనున్న ఆ కంపెనీ పేరు టెరాఫ్యూగా. అంటే లాటిన్ భాషలో 'భూమి నుంచి పారిపోవడం' అని అర్థం.

## జపాన్ వారి పరిశుభ్రత

'పరిశుభ్రత భగవత్స్వరూపం. మీ అందానికి అదే కారణం' లాంటి ఆరోగ్యసూత్రాన్ని జపనీస్ వారు పాటిస్తారు. 'మీ టాయిలెట్‌ని క్లీన్‌గా ఉంచుకుంటే అదృష్టం కలిసి వస్తుంది' అని కొత్త నినాదాన్ని మొదలెట్టారు జాతకాలు చెప్పేవాళ్లు. అంతేకాదు బౌద్ధ సూత్రాలని, ఆరోగ్యసూత్రాల్ని జత కలిపి కొన్ని పుస్తకాలు రాసి అమ్ముతున్నారట. 'నాకు లాటరీ తగిలింది. ఇంటిని పరిశుభ్రంగా ఉంచే పరిపూర్ణ స్త్రీని పెళ్లాడాను' అంటూ కొందరి అనుభవాల్ని ఆ పుస్తకంలో ఉదహరించడం విశేషం.

## అమ్మమ్మకి శిక్ష

తన కూతురి పురిటికని అమెరికా వెళ్లిన 51యేళ్ల మంజులాపటేల్ తర్వాత కూతురు ఉద్యోగానికి వెడుతుంటే మనవరాల్ని సాకసాగింది. ఓ రోజున ఏం మారాం చేసిందో ఆ పిల్లని నేలమీద పడేసి కొట్టిందిట ఆ అమ్మమ్మ. ఆ పిల్ల ఏడుపునాపాలని తలగడతో ముఖాన్ని గట్టిగా వత్తిందిట. ఈ ఘోరమంతా క్లోజ్‌డ్ సర్క్యూట్ రికార్డ్ అయిపోవడంతో ఆమెని పోలీసులు అరెస్ట్ చేశారుట. ఇప్పుడామెకు ఐదేళ్ల జైలుశిక్ష వేశారు. ఆ శిక్షానంతరం ఆమెను అమెరికానుంచి వెంటనే ఇండియాకి పంపేస్తారుట.

-తటవర్తి

మోకాలి లోతు నీళ్లలో గజగజ వణికించే చలిలో ఆ రాత్రంతా ఎలా గడిపామో తెలీదు. మా ఇంటిచుట్టూ కొబ్బరితోటలుండడంతో నీరు తియ్యడానికి నెలరోజులు పట్టింది. ఈలోపు గుడిమంటపంలోనే మా సంసారమంతా ఉండేది. వర్షాలు తగ్గుముఖం పట్టాక ఓ దయగల మారాజు సాయంతో మళ్లీ పాకవేసుకున్నాం.

వర్షాలకి బయటకు వచ్చిన సకల జీవరాశులూ మా ఇంట్లోనే ఉండేవి. ఏ మూల ఏ పాముంటుందోనని హడలి చచ్చేవాళ్లం. ఇక తేళ్ళు, మండ్రగబ్బల సంగతి సరేసరి.

దీపావళి వచ్చిందంటే ఆరోజు రాత్రి మా నాన్న నిద్రపోయేవాడు కాదు. నులకమంచం వాకిట్లో వేసుకుని ఏ జులాయి తారాజువ్వ వేస్తాడో, ఏ సిసింద్రీ సిసింద్రీ వదులుతాడో అని కాపలా కాసేవాడు. తెల్లారాక హమ్మయ్య అని ఊపిరి పీల్చుకునేవాళ్లం.

ఆ యేడాది ఎలాగోలా శిశిరాన్ని సాగనంపి గ్రీష్మాన్ని స్వాగతించాం. ఓరోజు నేను బడి నుండి వస్తుంటే చూశాను. వీధి మొదట్నుంచే ఏదో గోలగా ఉంది.

పరుగున వెళ్లి చూద్దునుకదా ఎవడో కాల్చిపారేసిన బీడీ ముక్క వల్ల అగ్ని దేవుడు మా ఇల్లు ఆహుతి తీసుకున్నాడు. కట్టుబట్టలతో మిగిలాం.

ఆరోజు మా నాన్న ముఖంలో నేను చూసిన దైన్యం తలుచుకున్నప్పుడల్లా కడుపులో కెలుకుతున్నట్లవుతుంది. ఆరోజు నేనూ, నాన్న కాలిపోగా మిగిలిన సామానుతో పొగచూరిన మొండి గోడల మధ్యే పడుకున్నాం. నాకెందుకో శ్మశానం గుర్తొచ్చింది.

ఆ క్షణంలోనే నిర్ణయించుకున్నాను. తిండీ గుడ్డా మాటెలా ఉన్నా పక్కా గూటికోసమే పోరాడాలని. అందుకే ఆనాటినుంచి ఈనాటి వరకూ ఎప్పుడూ కడుపునింపు కోసం తిండి తిన్నాను గానీ రుచుల కోసం కాదు. బట్టవొంటి రక్షణకే కానీ అందం కోసమని అనుకోలేదు.

నాన్న మనకి వ్యాపారం అచ్చిరాదులా అంటున్నా పట్టుదలా ఆరంగంలోనే అహోరాత్రాలూ శ్రమించాను. అందలం ఎక్కాను. కోట్లకు పడగలెత్తాను. కసిగా కనిపించిన ఇల్లల్లా కొన్నాను. నిరాశ్రయులకు చేతనైన సాయం చేస్తున్నాను. నా బాధ నా కొడుకూ అర్థం చేసుకున్నాడు. గూడుకోసం ఎవరూ తపన పడకూడదనే అభిమతాన్ని వాడూ మన్నించాడు. సునామీలో ఇళ్ళు పోగొట్టుకున్నవాళ్లకి ఒక పత్రికతో కలిసి విరాళాలు సేకరించి వారికి చేతనైన సాయం చేశాడు''

ఊపిరి పీల్చడం మానేశానా అన్నట్లు వాడు చెప్పేది వింటున్నాను. మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు.

“నేనూ, నా భార్య ఇప్పుడు ఉంటున్న ఇల్లు తప్ప ఇంక ఏ ఇల్లూ నా పేరునగానీ, నా కుటుంబసభ్యుల పేరున గానీ లేదు. నేను కనీసం కారు కూడా కొనుక్కోలేదు. మోకాళ్లనొప్పులు లేని కాళ్ళు ఇచ్చినందుకు దేవుడికి నేను సర్వదా కృతజ్ఞుడ్ని. నేను ఏ ఊళ్ళో ఇల్లు కొన్నా వరదలు, తుపానుల్లో ఇళ్ళు కోల్పోయిన వారి పునరావాసానికే వాటిని కేటాయించాను. వాళ్ల వివరాల సేకరణకి అక్కడి సేవాసంస్థలు కూడా నాకు సాయం చేశాయి. ఆ మధురానగర్ ఇల్లు కూడా అందుకోసం కొన్నదే. అడక్కముందే ఇవన్నీ చెబితే స్వోత్కర్షగా ఉంటుందనే ఎవరితోనూ చెప్పను. నాకు ఆస్తులు పోగేయాలనీ, తరతరాలు కూర్చుని తరగని సంపద వెనకేయాలనీ ఏ కోశానా లేదు మూర్తీ. నన్నర్థం చేసుకో..'' అంటూ దీర్ఘంగా ఊపిరి వదులుతూ ముగించాడు.

నాకు నోట మాట రాలేదు. ఇన్నాళ్ళూ లేను చాలా సంస్కారవంతుడినని నా ప్రగాఢనమ్మకం. ఎందుకనో మొదటిసారిగా నా సంస్కారం మీద అపనమ్మకం కలిగింది. చప్పున జగన్ చెయ్యి పట్టుకున్నాను. అప్రయత్నంగా నాకంట్లోంచి రెండు వెచ్చని కన్నీటిబొట్లు నా పశ్చాత్తాపానికి పర్యవసానంగా “క్షమించు'' అన్నానో, గొణిగానో నాకే తెలీదు.

★